


• కనుల పండువగా సద్దుల బతుకమ్మ
• ఊరేగింపుగా వచ్చిన భారీ బతుకమ్మలు

సద్దుల బతుకమ్మ ఉయ్యాలో..




రంగధాముని చెరువు వద్ద జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్‌పల్లిలో బతుకమ్మలతో మహిళలు




ఇందూ ఫార్చ్యూన్ విల్లాలో భారీ బతుకమ్మతో మదన్‌మోహన్‌రావు కుటుంబ సభ్యులు




బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు, బీజేపీ సీనియర్ నాయకుడు నాయినేని సూర్యప్రకాష్‌రావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు








కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు కనులపండువగా జరిగాయి. మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతుంటే తెలంగాణ సంస్కృతి ఉట్టిపడింది. కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు ప్రతి ఏడాది ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తారు. ఈసారి అంతకు మించి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కూకట్‌పల్లి ప్రాంతంలో పది అడుగుల 100 బతుకమ్మలను మహిళలు పేర్చడం విశేషం. కూకట్‌పల్లిలో అబ్బినేని దేవి, అంజనలు ఈసారి సుమారు 18 అడుగుల మేరకు బతుకమ్మలను పేర్చారు.

2కిలోమీటర్ల వరకు నిలిచిన ట్రాఫిక్ జామ్

ఈ సందర్భంగా ట్రాలీలో బతుకమ్మలను తీసుకొచ్చి కూకట్‌పల్లి ప్రధాన చౌరస్తాలోని హనుమాన్ చౌక్ వద్ద బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఆ తర్వాత కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువు వద్దకు బతుకమ్మలను తీసుకువచ్చి గౌరమ్మకు పూజ చేసి నిమజ్జనం చేశారు. అనంతరం తాము తీసుకువచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకున్నారు. కూకట్‌పల్లి నుంచి రంగధాముని చెరువు వరకు సుమారు 2కిలోమీటర్ల మేర బతుకమ్మల ర్యాలీ ఉండటంతో దాదాపు గంటన్నర సేపు ట్రాఫిక్ స్తంభించింది. – కూకట్‌పల్లి

ఆధ్యాత్మిక శోభ

భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రకాష్‌నగర్‌లో..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు పోటెత్తి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సామూహిక కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. అదే విధంగా మండపాల్లోనూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, వివిధ పార్టీల నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. – కూకట్‌పల్లి



శంకర్‌మఠంలో..



రిటైల్ మార్కెట్‌లో..



వల్లభ్‌నగర్‌లోని కాళీమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్



రిటైల్ మార్కెట్‌లో అమ్మవారికి హోమం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ మక్కాల సత్యనారాయణ



శ్రీవివేకానందనగర్‌లో.. బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మస్తాన్‌రెడ్డి



బాలాజీనగర్‌లో.. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పల్లపు వేణు



దుర్గామాతకు పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, పొన్నాల రాజశేఖర్‌రెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ తల్లిని దర్శించుకున్న శేరిలింగంపల్లి బీజేపీ నాయకుడు ఏకాంత్‌గౌడ్



కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



ఆల్విన్‌కాలనీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

నేడు రమ్యా గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలు

కూకట్‌పల్లి: దసరా ఉత్సవ కమిటీ పన్నాల హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ రమ్యాగ్రౌండ్‌లో సోమవారం 23వ తేదీ జమ్మిపూజ, రామ్‌లీలా కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు, రావణ దహనం, బాణసంచా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు కుల, మతాలకు.. ప్రాంతాలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రీతంరెడ్డి, సాయినాథ్ రెడ్డి, గంధం రాజు, సుగుణ చౌదరి, మహమ్మద్ మఖ్దూమ్, తోట రమేష్, కోటేశ్వరరావు, దాసరి రమేష్, పవన్ వర్మ, రవినాథ్, దైవ సహాయం, సరస్వతి, వరలక్ష్మి, లక్ష్మి ఇతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రేపు ఇస్కాన్‌లో దసరా వేడుకలు

ఆల్విన్‌కాలనీ: సుమిత్రానగర్‌లోని ఇస్కాన్ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు ఇస్కాన్ ఆలయంలో సాయంత్రం 5గంటలకు తులసి హారతి, ప్రత్యేక దర్శనం, స్వామికి హారతి, భజన, కీర్తనలు, రామాయణ కథ ప్రవచనం, మహాప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. పరిసర ప్రాంత వాసులు ఈ దసరా ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అజ్మీర్ దర్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు



కూకట్‌పల్లి: అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాలో ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, సీనియర్ నాయకులు నూర్, సయ్యద్ రియాజ్, యునుస్, అషు పాల్గొన్నారు.

మినీ ఎగ్జిబిషన్ విత్ క్రాఫ్ట్ ప్రదర్శన

కూకట్‌పల్లి: టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం మినీ ఎగ్జిబిషన్ విత్ క్రాఫ్ట్ ప్రదర్శన నిర్వహించింది. జాతీయ అవార్డు గ్రహీత డి. కృష్ణాచారి, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ కేవీ సంజీవ్‌రావు, ఎస్‌ఎం ఆలీ, గౌతమ్‌దత్తా, డి. అరవింద్‌లు ఈ ఎగ్జిబిషన్‌ను ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. కూకట్‌పల్లిలోని పుల్లారు నారాయణ దాసు కల్యాణ మండపంలో జరుగుతున్న ఎగ్జిబిషన్ ఈనెల 27వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఖాదీ మహోత్సవ్‌ను పురస్కరించుకొని ఖాదీ కళాకారులకు మూడు స్టాల్స్‌ను కేటాయించామన్నారు. మిగిలిన స్టాల్స్‌లో హస్తకళల కళాకారులకు కేటాయించామని తెలిపారు. ఇది ఆత్మనిర్భర్ భారత్, స్థానికుల కోసం నిర్వహించినట్లు తెలిపారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే...

మోతీనగర్: కాంగ్రెస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పల్లపు వేణు ఆధ్వర్యంలో ఆదివారం రామారావునగర్, న్యూ రామారావు నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు కరపత్రాలను అందజేసి వివరించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రాయపాటి హరి, పార్టీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ యాదవ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ మెంబర్‌లు మహేందర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.